వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 128 గురువారం | 16 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

# హ్యాట్రిక్ పక్కా..

పరకాలలో మరోమారు 'చల్లా' విజయం తథ్యం

ఊపందుకుంటున్న ప్రచారం

ప్రజల్లోకి దూసుకుపోతున్న కారు

కాంగ్రెస్, బీజేపీ కుట్రలు ఫలించవు : చల్లా ధర్మారెడ్డి



వివరాలు 7లో..

# 'ఆమె' కరుణిస్తే చాలు !




## మహిళల ఓట్ల కోసం అభ్యర్థుల పాట్లు

ఎన్నికల్లో వారే కీలకం

63 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికం

వారిని ఆకట్టుకునేలా ప్రచారం

రంగంలోకి దిగుతున్న కుటుంబ సభ్యులు

తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల ఓట్లు కీలకంగా మారాయి. రాష్ట్రంలోని 63 నియోజకవర్గాల్లో పురుష ఓటర్ల కంటే, మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. దీంతో ఈ సారి మహిళా ఓటర్లను ఆకట్టుకుంటేనే గెలుపు అవకాశాలు ఉంటాయని నాయకులు భావిస్తున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులను సైతం రంగంలోకి దించారు. అంతేకాకుండా పార్టీలోని మహిళా సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులను కలుపుకుని జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లోకి కుటుంబ సభ్యులను కూడా తీసుకురావాలంటూ యాక్టివ్ కార్యకర్తలను కోరుతున్నారు.

వివరాలు 2లో..

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



## మా ఓటు శ్రీహరికే

షాపెల్లి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం


8 లో..

## ఇంటింటి ప్రచారంలో ఎర్రబెల్లి

ఘన స్వాగతం పలికిన ప్రజలు

కేసీఆర్‌ను మరోసారి ఆదరించాలంటూ విజ్ఞప్తి





2లో..

## 500 కుట్టుమిషన్లు స్వాధీనం

డీసీఎంను అదుపులోకి తీసుకున్న పోలీసులు




# ‘ఆమె’ కరుణిస్తే చాలు!



## మహిళల ఓట్ల కోసం అభ్యర్థుల పాట్లు

**ఎన్నికల్లో వారే కీలకం**

**63 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికం**

**వారిని ఆకట్టుకునేలా ప్రచారం**

**రంగంలోకి దిగుతున్న కుటుంబ సభ్యులు**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఓట్లు కీలకంగా మారడంతో ‘ఆమె’ కరుణిస్తే చాలు అన్నట్లుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్ని పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు ఆమెను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల్లో వారి పార్టీ విజయం సాధించడం ద్వారా మహిళలకు లభించే ప్రయోజనాలను వివరిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3, 26,02,799 ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 1,63,13,268 ఉండగా వారికి ఇంచుమించు సమాన స్థాయిలో 1,63,02,261 మహిళా ఓటర్లు ఉన్నారు. అదే విధంగా 2,676 ట్రాన్సజెండర్ ఓటర్లున్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా 7,32,560 ఓటర్లుండగా భద్రాచలంలో అతి తక్కువగా 1,48,713 ఓటర్లు మాత్రమే ఉన్నారు. అయితే రాష్ట్రంలోని 63 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉంది. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం పన్నెండు నియోజకవర్గాలకు గాను అన్నింటిలో పురుషులకంటే మహిళల ఓటర్లే అధికంగా ఉన్నారు.

### ఆమె ఓట్లే అధికం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళల ఓట్లే అధికంగా ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 14,68,845 మంది పురుష ఓటర్లుండగా 15,05,252 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ లెక్కన పురుషులకంటే 36,407 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వివరాల్లోకి వెలితే..

### కుటుంబ సభ్యుల ప్రచారం..

రాష్ట్రంలోని 63 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లదే పైచేయిగా కావడంతో పాటు ఇతర నియోజకవర్గాల్లో కూడా వారే కీలకంగా మారడంతో అన్ని పార్టీలు మహిళా ఓటర్లపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. వారి కుటుంబ సభ్యులందరినీ ప్రచారంలో దింపుతున్నారు. దీనికితోడు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు కూడా తమ కుటుంబ సభ్యులను యాక్టివ్ పాలిటిక్స్‌లోకి తీసుకొస్తున్నారు. అందరినీ ఓ చోట చేర్చి ప్రచారం ఎలా చేయాలి.. ఏం మాట్లాడాలి.. తదితర వాటిపై ట్రైనింగ్ కూడా ఇస్తున్నారు. పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు, పథకాలు, పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు జరిగే లబ్ధి వంటి వాటిపై అవగాహన కల్పించేలా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఉంటున్నాయి. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు పెరిగాక, రాజకీయాల్లో మహిళల పార్టిసిపేషన్ కూడా బాగానే పెరిగింది.

| నియోజకవర్గం | మహిళలు | పురుషులు | థర్డ్ జెండర్ | మొత్తం |
|---|---|---|---|---|
| వరంగల్ తూర్పు | 1,29,810 | 1,24,493 | 338 | 2,54,641 |
| వరంగల్ పశ్చిమ | 1,45,009 | 1,41,666 | 13 | 2,86,688 |
| పరకాల | 1,13,154 | 1,08,280 | 2 | 2,21,436 |
| నర్సంపేట | 1,17,815 | 1,14,358 | 6 | 2,32,179 |
| వర్ధన్నపేట (ఎస్సీ) | 1,36,441 | 1,32,736 | 15 | 2,69,192 |
| భూపాలపల్లి | 1,37,741 | 1,35,887 | 5 | 2,73,633 |
| మూలుగు (ఎస్టీ) | 1,15,190 | 1,11,153 | 23 | 2,26,366 |
| జనగామ | 1,18,939 | 1,18,160 | 9 | 2,37,108 |
| స్టేషన్ ఘన్ పూర్ (ఎస్సీ) | 1,25,479 | 1,23,675 | 1 | 2,49,155 |
| పాలకుర్తి | 1,26,172 | 1,25,308 | 10 | 2,51,490 |
| మహబూబాబాద్ (ఎస్టీ) | 1,28,456 | 1,24,849 | 37 | 2,53,342 |
| డోర్నకల్ (ఎస్టీ) | 1,11,046 | 1,08,280 | 8 | 2,19,264 |

### బొట్టుపెట్టి ప్రచారం..

పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, డివిజన్ల వారీగా ప్రచారాలు నిర్వహిస్తుంటే మహిళలు ప్రతి ఇంటికి పోయి బొట్టు పెట్టి ఓటును అభ్యర్థిస్తున్నారు. మహిళలు సెంటిమెంటుగా భావించే బొట్టును పెట్టడంతో ఆయా ఇంటిల్లిపాది ఫిదా అవుతున్నారు. మా ఓటు మీకే అంటూ పక్కాగా హామీ ఇస్తున్నారు. అదే విధంగా మహిళలు ఎక్కడ కనిపించినా ఆప్యాయతగా అక్కా, చెల్లె అంటూ పలకరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.


ఎలుకుర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి


ప్రచారంలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు సతీమణి ఎర్రబెల్లి రేణుక


భూపాలపల్లిలో ప్రచారం చేస్తున్న గండ్ర వెంకటరమణా రెడ్డి సతీమణి గండ్ర జ్యోతి


ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ కూతురు శిరీష

# 500 కుట్టుమిషన్లు స్వాధీనం

**డీసీఎంను అదుపులోకి తీసుకున్న పోలీసులు**




**వరంగల్ వాయిస్, నడికుడ :** పరకాల–నడికుడ చెక్ పోస్టు వద్ద కుట్టుమిషన్లతో వెలుతున్న డీసీఎం వ్యానుతోపాటు వరికోల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ ఫంక్షన్ హాల్లో 500లకు పైగా దాచిన కుట్టు మెషిన్లను ఎన్నికల అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వెంటనే డీసీఎం డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని వాహనాన్ని పరకాల ఆర్డీఓ కార్యాలయానికి తరలించారు. కాగా ఈ కుట్టు మెషిన్లు అధికార పార్టీకి సంబంధించినవిగా విపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు వీటిని తరలించారంటున్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# యశస్వినిపై పిటిషన్ కొట్టివేత

**ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మామిడాల యశస్విని భారతీయురాలు కాదని, ఆమె ఓటు తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఎన్ని కల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఒకవేళ సదరు అభ్యర్థి ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె ఎన్నిక చెల్లదని ఆధారాలతో సహా ఎలక్షన్ పిటిషన్ (ఈపీ) వేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది. యశస్విని రెడ్డిపై నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన దేవ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. ఆమె ఎన్నారై అని, భారత్ లో కేవలం ఐదు నెలలు మాత్రమే ఉన్నారని, అచ్చంపేటలో ఆమెకు ఓటు హక్కు కల్పించడం అక్రమమని పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధ్, శ్రవణ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. మామిడాల యశస్వినిపై పెట్టిన పిటిషన్ ను కొట్టేస్తూ తుది ఆదేశాలు జారీ చేసింది.



## గడపగడపకు బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో మండల నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అనేక సంక్షేమ పథకాలు, అదేవిధంగా అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే రైతులు కష్టాలను చదివి చూడవలసి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. పూటకో పార్టీలు మారుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థిగా నిలబడి ప్రజలకు మాయమాటలు చెప్పి వెళ్తారని అలాంటి వారికి ఓట్లు వేస్తే అభివృద్ధి శూన్యమవుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్, వంగాల భగవాన్ రెడ్డి, మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు రేవూరి సంపత్ రెడ్డి, రవితేజ, కర్వేద మహేందర్ రెడ్డి, రేవూరి రమాదేవి, పాండవుల గోవర్ధన్, విశ్వేశ్వర్ రెడ్డి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న కోదండరాం



**వరంగల్ వాయిస్, కురవి :** మండలకేంద్రంలో శ్రీ వీరభద్ర స్వామిని గురువారం తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ మాల మాల రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కురవి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేంద్ర కుమార్ వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ కురవి మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, బీసీ సెల్ అధ్యక్షుడు చిన్నం గణేష్, కార్యదర్శ ఆవిరి మోహన్ రావు, ఎస్ఎంసీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య, కామిండ్ల ఆనందం, గాజుల వీరన్న, మండలి రామచంద్రు, దైద వీరయ్య, గాజుల లక్ష్మణ్, బూర్గుల కృష్ణ, శ్యామల, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వద్దుల ఉపేందర్ రెడ్డి, గుండ్ర వెంకటయ్య పాల్గొన్నారు.

## బీఎస్పీకి ఏబీఎస్ఎఫ్ పూర్తి మద్దతు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** బీఎస్పీకి ఏబీఎస్ఎఫ్ పూర్తి మద్దతు ఇస్తుందని ఏబీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు తూర్పటి రాజుకుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనలో బీఎస్పీ ముందుందని అందుకే ఏబీఎస్ఎఫ్ పూర్తి మద్దతు బీఎస్పీకి ఇస్తుందని తెలిపారు. పూలె, అంబేద్కర్ కలలు కన్నా బహుజన రాజ్యం రావాలంటే బీఎస్పీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు ఓట్లు వేయాలన్నారు. భూపాలపల్లి బీఎస్పీ అభ్యర్థి గజ్జి జితేందర్ యాదవ్ కు మద్దతుగా అన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు మద్దతిచ్చి అధిక మెజారిటీతో జితేందర్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అణగారిన ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. తెలంగాణాలో బీసీలను అణగదొక్కుతున్న అగ్రకుల బూర్జువా పార్టీలను తరిమివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏబీఎస్ఎఫ్‌కార్యకర్తలు జితేందర్ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అభివర్ధన్, చరణ్, వినయ్, అరుణ్, రాజేష్ రజిని, సునీల్, మనోజ్ పాల్గొన్నారు.

# కిడ్నీ మార్పిడికి వయస్సుతో సంబంధం లేదు

## డాక్టర్ పొన్న అరుణ్ కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడిలో తెలంగాణలో మొదటి స్థానంలో ఉందని, ఏటా 50 వరకు కిడ్నీ మార్పిడిలు జరుగుతాయని ప్రముఖ నెఫ్రాలజీ వైద్యుడు, డాక్టర్ పొన్న అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి జీవన విధానంలో మూత్రపిండ సమస్యలు అధికమవుతున్నాయని, అయితే కిడ్నీ మార్పిడి వల్ల భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రావని సాధారణ జీవనం గడపవచ్చున్నారు. వరంగల్ కు చెందిన ఉమారాణి ఆరు నెలల క్రితం డయాలసిస్ తో బాధపడుతూ సోమాజిగూడ యశోద ఆసుపత్రిని సందర్శించారని ఆమెకు మా వైద్య బృందం పరీక్షలు నిర్వహించి కిడ్నీ మార్పిడి చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఆమెకు మూత్రపిండం దానం చేయడానికి 65 సంవత్సరాల ఉన్న వాళ్ల అమ్మ ముందుకు వచ్చారని, వారికి యశోద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి వైద్యం విజయవంతంగా పూర్తయిందన్నారు. అతి తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఎటువంటి సమస్యలు లేకుండా సాధారణ జీవనం గడుపుతున్నారని తెలిపారు. అలాగే వరంగల్ కు చెందిన రమేష్ అనే వ్యక్తి అధిక రక్తపోటు, శ్వాస సంబంధిత సమస్యలతో వరంగల్ లో డయాలసిస్ చేయించుకునే వారని, స్థానిక వైద్యుల సూచనతో యశోద ఆసుపత్రి సోమాజిగూడలో వైద్య పరీక్షలు నిర్వహించగా కిడ్నీ మార్పిడి చేయించుకోవాల్సిందిగా వారికి వైద్యులు సూచించడంతో రమేష్ వాళ్ల అన్న కిడ్నీ దానం చేసేందుకు ముందుకు రాగా ఇద్దరికీ వైద్య బృందం విజయవంతంగా మూత్రపిండ మార్పిడి చేశామన్నారు. సర్జరీ తర్వాత రమేష్ కు అధిక రక్తపోటు సమస్య తగ్గిందని, ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ పరిధిలోని 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, యశోద ఆసుపత్రి సోమాజిగూడ మార్కెటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల పద్మావతిలో రక్తదాన శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తాళ్ల పద్మావతి కాలేజీ అఫ్ ఇంజినీరింగ్, సోమిడి అధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో గురువారం కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి అతిథులుగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, ట్రెజరర్ బొమ్మినేని పాపిరెడ్డి విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ తలసేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని, వారికోసం విద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పక్షాన వారికి సర్టిఫికేట్లను అందజేసి కళాశాల మేనేజ్ మెంట్ కు పాలకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో తాళ్ల పద్మావతి కాలేజీ అఫ్ ఇంజినీరింగ్, సోమిడి డైరెక్టర్ తాళ్ల వంశీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవూరిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆదేశానుసారం నడికూడ గ్రామంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఇందులో బాగంగా నడికూడ మండలం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హాల్ రావు ఆధ్వరంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. చేయి గుర్తుకు ఓటు వేసి రేవూరి ప్రకాష్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు తల్లా నవీన్, మండల యువత అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, నడికూడ గ్రామ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి యుగేందర్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్ష దుప్పటి విజేందర్, గ్రామ కమిటీ యువనేత అధ్యక్షుడు నేరెల్ల అరుణ్ కుమార్, మండల సీనియర్ నాయకులు రావుల సురేష్, దుప్పటి సదానందం, గ్రామ కార్యకర్తలు సంగాల విజయేందర్, అల్లూరి బాబు, దుప్పటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు)మాట్లాడుతూ రేపు పరకాల పట్టణంలో జరుగబోయే ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి నడికూడ మండలం నుంచి బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, రైతులు, మహిళలు, యువత, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేసిసి 30న జరుగబోయే ఎన్నికలలో చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ కుమార్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ దోమ పవన్, బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు గుడికందుల శివ, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి లాదేళ్ల హరీష్, గ్రామ యూత్ అధ్యక్షుడు దుప్పటి సుమన్, యూత్ నాయకులు దండు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీల నుంచి చేరికలు..

మండలంలోని సర్వాపురం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అన్నబోయిన సుమన్, చంద్రు, మామిడాల నర్సయ్య, అన్నబోయిన రాజయ్య, అన్నబోయిన సాంబయ్య, మొరే రాజేందర్ ఉన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
గురువారం 16, నవంబర్ 2023
www.warangalvoice.net

# కడియంకు డిపాజిట్ కూడా రానీయొద్దు

## మహిళలను అవమాన పరుస్తున్న శ్రీహరికి బుద్ధి చెప్పాలి

### కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మహిళ అభ్యర్థిని అవమానపరచడం ఎంత వరకు సమంజసమని, అతడికి డిపాజిట్ రాకుండా ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలం వెళ్లి అశ్వరావుపల్లి, కుసుంబాయి తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలకు మాయమాటలు చెబుతూ మభ్యపెడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గ్రామాల్లో డబ్బు సంచులతో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇష్టారాజ్యంగా తిడుతున్నాడని, అతడికి గుణపాఠం తప్పదని ఆమె హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు ఇప్పిస్తామని, ఆరు గ్యారెంటీల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. మంత్రిగా పని చేసినప్పుడు కడియం శ్రీహరి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో 250మంది దళిత యువకులను ఎన్ కౌంటర్ చేయించిన చరిత్ర ఆయనదని ఆరోపించారు. ఎన్ కౌంటర్ల సృష్టికర్త కడియం శ్రీహరికి చరమ గీతం పాడే సమయం దగ్గరలోనే ఉందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, రమేష్ పటేల్, రవి గౌడ్, కోళ్ల యువరాజు, యాదవ రెడ్డి, కొమురెల్లి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికొడుకా.. మాకే ఓటేయ్యి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ లో గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకుడు చిమ్మని గోపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరుగా చేశారు. ఈ సందర్భంలో స్థానిక కాశీ విశ్వేశ్వర దేవాలయం వద్ద పెళ్లి కొడుకు వద్దకు వెళ్లి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి జనార్ధన్, పెరుమాళ్ల విద్యాసాగర్, లకుం కళ, బెజ్జంకి రాజేశ్వరి, తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి, ఇంచార్జి నాగపూరి కల్పన సంజయ్ బాబు, డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్ ఆధ్వర్యంలో పలు కాలనీలలోని ప్రతి బూత్ లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు, అభివృద్ధిని, చేయబోతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా కారు గుర్తుకు ఓటేసి వరంగల్ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, డివిజన్ లోని బూత్ అధ్యక్షులు, బూత్ ఇంచార్జులు, బూత్ సభ్యులు, 100ఓటర్ల ఇంచార్జి సభ్యులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో రేవూరిదే విజయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి విజయం సాధిస్తారని రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆదేశానుసారం గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రేవూరి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తూ, పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఓడించి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీని ,రేవూరి ప్రకాష్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె శంకరయ్య, సురేందర్ రెడ్డి గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చిన్నప్పటి నుంచి హైస్కూల్ చదువు వరకు తమతో కలిసి మెలిసి తిరిగి చదువుకున్న స్నేహితుడు మరణించడంతో ఆ స్నేహితుల గుండె తరుక్కు పోయింది. స్నేహితుడు ఇక లేడు, తిరిగిరాడు అనే బాధలో వారు ఉండిపోయారు. స్నేహితుడు చనిపోయాడు, కానీ ఆయన కుటుంబానికి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని అనుకొన్నారు. అనుకున్నదే తడువుగా స్నేహితుడి బార్య బిడ్డలకు రూ.20వేల ఆర్థిక సహాయం చేసి వారి స్నేహ భావాన్ని చాటుకున్నారు. వివర్లాలోకి వెళితే చింతల్ ప్రాంతానికి చెందిన షాహిద్, కృష్ణ ప్రసాద్, మధుసూధన్, నాగరాజు, రంగరాజు రాజు, నితీష్ , రాకేష్, గోపాల్ ప్రాణ స్నేహితులు. వీరందరూ చిన్నప్పటి నుంచి పదో తరగతి వరకూ నర్సంపేట రోడ్డులో గల వాణినికేతన్ హై స్కూల్ లో చదువుకున్నారు. 2006 బ్యాచ్ కు చెందిన వీరు చదువులో ముందుండే వారు. అయితే కాల క్రమేణా పై చదువులకు వేరే ప్రాంతాలకు వెళ్లి చదివారు. షాహిద్ అనే స్నేహితుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని , విషయం తెలుసుకున్న స్నేహితులు చాలా సార్లు ఆర్థిక సహాయం చేశారు. కానీ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో షాహిద్ చనిపోయాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్నేహితులు షాహిద్ కుటుంబాన్ని పరామర్శించి రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో షాహిద్ కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా స్నేహితులందరం కలిసి ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమాకుల కృష్ణ ప్రసాద్, ఆడేపు మధుసూదన్, చిప్ప నాగరాజు, రంగరాజు రాజు, సిద్ధోజు నితీష్, గోపాల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 37వ డివిజన్ లో బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తూర్పు కోట, మైనార్టీ కాలనీ, పడమర కోట, గిరి ప్రసాద్ నగర్, బుడిగ జంగాల కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రచారం చేశారు. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి అందరు కారు గుర్తుకు ఓటు వేయాలని కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, మాజీ కార్పొరేటర్ బిళకల కవిత శ్రీకాంత్ అన్నారు. గిరిప్రసాద్ నగర్ లోకాలనీ అధ్యక్షుడు ఎండీ ఉల్ ఫత్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పేదలను ఆదుకుంటుందన్నారు. కాబట్టి నవంబర్ 30న కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా నరేందర్ ను రెండో సారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్, నాయకులు ఉమేష్, వాసుదేవ్, రాంబాబు, మురళి, శ్రీధర్ రెడ్డి, సింగారపు ఏలీయా, మద్దెల శ్రీనివాస్, వేల్పుల సతీష్, బషీర్, సింగారపు రమణ, శ్రీను, రంజిత్, అరుణ, ఏడు కొండలు, పోతరాజు, గంధం రమేష్, మురళి, భూప్రా, సత్యంలతో పాటు ఇంచార్జిలు, తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్ స్లిప్పుల పంపిణీ



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఈ నెల 30న జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రజలకు గురువారం రేగొండ మండల కేంద్రంలో ఓటర్ స్లిప్పులను తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది జి.మానస(టైపిస్ట్), అంగన్వాడీ టీచర్ బండి ఉమామహేశ్వరి పంపిణీ చేశారు. ఓటర్ జాబితాలో అర్హులైన ఓటర్లకు తహసీల్దార్ కార్యాలయం సిబ్బందితో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయడంతో పాటు ఇండ్లలో ఉన్న వారికి సైతం ఓటర్ స్లిప్పులను ఇంటింటికి తిరిగి అందించడం జరుగుతుందని వారు తెలిపారు. స్లిప్పులు అందని వారు ఎవరైనా ఉంటే స్థానిక అంగన్వాడీ టీచర్ల వద్ద లేదా తమ కార్యాలయానికి వస్తే ఓటర్ స్లిప్పు అందజేయడం జరుగుతుందని టైపిస్టు మానస తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్లను తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

## ఆదివాసి చట్టాలపై రాజకీయ నేతల వ్యాఖ్యలు సరికాదు



**వరంగల్ వాయిస్, ములుగు :** తుడుం దెబ్బ సమావేశం ఆకులవారి ఘనపురంలో గురువారం నిర్వహించారు. ఎన్నికల హడావిడి మొదలైన నాటి నుంచి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఆదివాసీ చట్టాలపై, భారత రాజ్యాంగంపై ఎటువంటి అవగాహన లేకుండా అవగాహన రాహిత్యంతో, నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలను రద్దు చేయాలని ఒకరు, ఆదివాసి చట్టాలను సవరించాలని ఒకరు, పార్టీల మేనిఫెస్టోలో ఈ అంశం చేర్చాలని మరొకరు అనడం హస్యాస్పదంగా ఉందని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివాసీ హక్కులు చట్టాలు అమలుకు ఎవరైతే మద్దతిస్తారో వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. స్థానికంగా మొదటి నుంచి కలసి ఉన్న గిరిజనేతరులతో ఎటువంటి సమస్యలు లేవని, మా ప్రాంత వనరులు భూములు దోచుకోవడానికి వచ్చిన వారితోనే ఈ సమస్యలు అన్ని వచ్చాయని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకోవద్దని రాజకీయ నాయకుల కు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కోరం నాగేశ్వరరావు, పొదెం నాగేశ్వరరావు, కోరం మోహన్ రావు , పొదెం సాగర్, జోగ వేణు, తల్లడి అంజి, కుడుముల సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఇక్కడి ప్రజల కోరిక మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అందించిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోరావాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ధి జాటోత్ రాంచంద్రు నాయక్, ఇంచార్జి మాలోత్ నెహ్రూ నాయక్ అన్నారు. కురవి మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్టాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. మాయమాటలు చెప్పి ఓట్లు దండు కావాలని చూస్తున్న బీఆర్ఎస్ నాయకులను నమ్మి మరోమారు మోసపోవద్దని హితవు పలికారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ గెలుపు పక్కా

## కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గంలోని గుడిబండ తండా, మంచప్పల, చెన్నూరు గ్రామాలలో గురువారం గడపగడపకు కాంగ్రెస్ –పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమానికి విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డికి బతుకమ్మలతో, బోనాలతో గ్రామం మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ దని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులందరికీ ఆరు గ్యారెంటీ కార్డుల పథకాన్ని అమలుచేసి మాట నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. నిన్న సభలో కేసీఆర్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధు ఇస్తానని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో చెప్పిన దళిత బంధు ఏ ఒక్క లబ్ధిదారుడికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజన బంధుతో మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండి పడ్డారు . గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ అని, మన పక్క నియోజకవర్గానికి చెందిన బలరాం నాయక్ ని కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. తొమ్మిదేళ్లు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీనియర్ జర్నలిస్ట్ విఠల్ రావు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే పార్టీని ఆదరించండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్నారైల సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ వివిధ రకాల ప్రచారాలు నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవాలనేటువంటి తలంపుతో ఈ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఓటు వేసే ప్రతి ఒక్క ఓటరు గతంలో ఈ ప్రభుత్వం ఏం చేసింది, భవిష్యత్తులో ఏం చేస్తుందనేది ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకుడిగా మాలో స్ఫూర్తినింపాడని తెలిపారు. విజన్ లేని నాయకులు ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ను చూడాలని అన్నారు. ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కడుదుల రత్నాకర్, ఎన్ఆర్ఐ సెల్ యూఎస్ఏ నాయకురాలు బిందులత మాట్లాడుతూ ఆడపడుచులకు అండదండగా ఉంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను భారీ మెజారిటీతో గెలిపించాలని, దేశంలోనే అత్యాధునిక హంగులతో హాస్పటల్ ను వరంగల్ లో నిర్మించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ నాయకులు కోరబోయిన విజయ్, నవీన్ రెడ్డి, గొట్టిముక్కల సతీష్ రెడ్డి, శానబోయిన రాజ్ కుమార్, ప్రవీణ్ పంతులు, ఆకుల వినయ్ పాల్గొన్నారు.

## గెలిపిస్తే చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

### కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వోడితల ప్రణవ్ కమలాపూర్ మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ చిన్న పెద్దలను ఆప్యాయతగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. ప్రచారంలో భాగంగా శ్రీరాములపల్లిలోని చేనేత సహకార సంఘాన్ని సందర్శించి ఆయన చేనేత మగ్గం నేసే కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మా వెంట తిరుగుతున్న లీడర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారి మీద ఈగ వాలిన ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తామని పేర్కొన్నారు. ఆడపడుచుల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, తాటిపాముల రాములు, కొండ రమేష్, వంశీ, జనగాని శివప్రసాద్, భిక్షపతి పాల్గొన్నారు.

## అర్వపల్లిలో జోరుగా కేఆర్ నాగరాజు ప్రచారం



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** ఎన్నికల ప్రచారంలో భాగంగా హసన్ పర్తి మండలంలోని అర్వపల్లి గ్రామంలో రోడ్ షోలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది ఇందిరమ్మ రాజ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల సోనియా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం రాగానే నెరవేర్చుకుందామన్నారు. అనంతరం ఊరిలోని సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, మహిళా సోదరిమణులు, యువకులు పాల్గొన్నారు.

## గండ్ర రమణా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** సార్వత్రిక ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గురువారం గండ్ర వైశాలి రెడ్డి, ప్రియాంక రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు, వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి, సర్పంచులు బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, కొనుకటి అరవింద్ రెడ్డి, ఖరాబు రజిత యువరాజ్, గ్రామ అధ్యక్షులు కత్తి రాజు, అరెల్లి రమేష్, గద్దం రాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముడుపు రవీందర్, సీనియర్ నాయకులు చెక్క శ్రీధర్ , గుడిమల్ల రమేష్ కత్తి అశోక్, గుత్తికొండ తిరుపతి, గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటక కష్టాలు కొని తెచ్చుకోవద్దు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కాంగ్రెస్ నాయకులు చెప్పే దొంగ హామీలను నమ్మి మోసపోవద్దని, కర్ణాటకలో కష్టాలు కొని తెచ్చుకోవద్దని మానుకోట ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత , డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. కురవి మండలంలోని మెగిలిచర్ల, గుండ్రాతిమడుగు, కొత్తూరు జి, బంచరై తండా, బంగారి గూడెం, చౌల తండా, పోలంపల్లి తండా, బాలు తండా, హరిదాస్ తండా, హరియా తండాలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. నియోజకవర్గంలో పనిచేసే వారికే ఓటు వేసి అభివృద్ధిని నిరంతరంగా కొనసాగించుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వలేరని, గత రోజులు పునరావృతం అవుతాయన్నారు. కాంగ్రెస్ హయాంలో పెద్దగా అభివృద్ధి జరగలేదని తొమ్మిదేళ్ల భారత కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లిందని చెప్పారు. తనను మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీపీ పద్మా, రవి నాయక్, తోట లాలయ్య, పిచ్చిరెడ్డి, రాంచంద్రయ్య నూకల వేణుగోపాల్ రెడ్డి, బరద్వాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు ఆహ్వానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలుగు వెలుగు సాహితీ వేదిక(టీవీఎస్వీ) జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, జాతీయ కన్వీనర్ డాక్టర్ వలబోజు మోహన్ రావు, వరంగల్ సిటీ అధ్యక్షుడు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, శ్రీ కృష్ణ దేవరాయ కళా వేదిక ఆధ్వర్యంలో జాతీయ సాంస్కృతిక సంగీత సాహిత్య నృత్య సమ్మేళనాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలలో కృషి చేసిన వారికి తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సాహిత్యం, రచన, కవులు ,కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి నృత్యం, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, ఒగ్గు కథ, బుర్రకథ, రంగస్థలం, జ్యోతిష్యం, వాస్తు, యోగా, డోలక్, హార్మోనియం, భజన రంగం, సామాజిక రంగం, సేవా రంగం, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా ప్రతినిధులు తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించబడవన్నారు. తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం డిసెంబర్ 10న విజయవాడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ పురస్కారాలు ప్రదానం చేసే వేదికను త్వరలో ప్రకటిస్తామని రాజ్ కుమార్, మోహన్ రావు, విష్ణువర్ధన్ తెలిపారు. పూర్తి వివరాలకు 9100174351, 9441261585 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



**వరంగల్ వాయిస్, రేగొండ :** సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ జ్యోతి అన్నారు. గురువారం రేగొండ మండలంలోని బీఆర్ఎష్ మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో భాగిర్తిపేట, దుంపిల్లపల్లి, పెద్ధంపల్లి, రామన్నగూడెం తండా, జూబ్లీ నగర్, నారాయణపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రవేశపె ట్టిన పథకాలతో పాటు, ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, మండల వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండీ రహీముద్దీన్, రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి, మహిళా మండల అధ్యక్షురాలు కేసీ రెడ్డి సబిత ప్రతాప్ రెడ్డి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఇంగే మహేందర్, జిల్లా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గంట రమణారెడ్డి, సర్పంచులు మెరుగు విజయ్ కుమార్, బొక్క భాస్కర్, పసుల ప్రియాంక రత్నాకర్, బానోతు బిక్యనాయక్,జంగిటి నరేష్, ఎంపీటీసీలు మైస సుమలత భిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## జర్నలిస్టులకు కొమ్మూరి క్షమాపణ చెప్పాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జనగామ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డి విలేకరుల పట్ల పరుష పదజాలం ఉపయోగించడంపై జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఆంగ్ల పత్రిక విలేకరి అయిన మహేష్ బుధవారం జనగామలో రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కవరేజ్ నిమిత్తం వెళ్లారు. సభానంతరం కొమ్మూరు ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా ఉమ్మడి జిల్లా ప్రతినిధి కలవగా ఎటువంటి సంభాషణ లేకపోవడంతో వెళ్తున్నానని కొమ్మూరు ప్రతాప్ రెడ్డికి చెప్పడంతో ఏంటి కోపంగా చూస్తున్నావ్, బెదిరిస్తున్నావా అంటూ ఆయన పరుష పదజాలాన్ని వినియోగించారు. దీంతో చేసేదేం లేక రాత్రి సమయం కావడంతో తిరిగి వరంగల్ చేరుకున్నారు. ఆంగ్ల పత్రిక ప్రతినిధి పట్ల కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చర్యకు నిరసనగా వరంగల్ పాత్రికేయులు, మీడియా మిత్రులు నల్ల బ్యాడ్జిలు ధరించి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. జనగామ కాంగ్రెస్ అభ్యర్థి బేషరతుగా క్షమాపణ చెప్పాలని విలేకరులు డిమాండ్ చేశారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

## కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు నాకు ఒక అవకాశం ఇవ్వాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్య నారాయణరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాయంపేట మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతి సింగారం గ్రామాలలో గురువారం ప్రజా దీవెన యాత్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుపల్లి గ్రామంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలలో శాయంపేట మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లానని చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఇల్లులేని నిరుపేదలకు ఇప్పించలేదన్నారు. మండల కేంద్రానికి కనీసం అంబులెన్స్ సౌకర్యం కల్పించలేని అసమర్థుడని, ఆయన తన కుటుంబ సభ్యుల పదవుల కోసం పార్టీ మారారని విమర్శించారు. రెండుసార్లు ఓటమిపాలైన ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్నానని, నాకు ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పాలేరు కంటే ఎక్కువగా పనిచేసి మీ సమస్యల పరిష్కారం దిశగా పయనించి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చల్ల చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు చిందం రవి, మారపల్లి బుజ్జన్న, కృష్ణమూర్తి, భాస్కర్, రాజు, వీరన్న, ఆదిరెడ్డి, మోర శీను, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, అశోక్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జోరుగా కారు గుర్తు ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలో బీఆర్ఎస్ నాయకుడు క్యాతంరవీందర్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ గెలుపు కోసం వారు విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని క్యాతం రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల మోహన్, రాజు, సారంగపాణి, నగేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన గౌడ కులస్తులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు గౌని సారంగం, ఆరెల్లి మోహన్, రాజు, గుర్రం ప్రభాకర్, మహిళ మండలి నాయకులు వేములపల్లి శ్రీలత, నాగన బోయిన రాజక్క, గుండెబోయిన రాధిక, అక్కంపేట గ్రామానికి చెందిన బొల్లె బోయిన రాజయ్యలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు మంద ఐలయ్య వంగాల సమ్మిరెడ్డి కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం మా వంతుగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కన్నెబోయిన రాజయ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ గుల్లపల్లి వెంకటేశ్వర్లు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బలవంతుల రాజు, వంగాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, ఎంపీటీసీ భయ్యా రమ రాజు, మాజీ సర్పంచ్ పలుకల మంజుల, మండల ఉపాధ్యక్షుడు పూజారి రవి, మండల కార్యదర్శులు భయ్యా పైడి, జిట్టే మధు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రేపు కార్తీక మాస నాగుల చవితికి అన్ని ఏర్పాట్లు

### ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైనటువంటి శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రా గ్రథిత పాశుపత మహా రుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో గురువారం ఏపీ చిత్తూరుకు చెందిన రామాల భాగ్యలక్ష్మి-వెంకట రమణయ్య దంపతుల మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అల్పాహార ఏర్పాట్లను జూలూరి పద్మ-భిక్షపతి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అందజేశారు. ఈ సందర్భం గా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరమ శివుడిని ప్రార్థించుటకు అతి శ్రేష్టమైన కార్తీక మాసంలో స్వామి వారిని భక్తులు దర్శించుకొని ముక్తిని పొందాలన్నారు. శుక్రవారం నాగుల చవితిని పురస్కరించుకొని శివ భక్తురాళ్లు పరకాల మహిళా సోదరీమణులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు, విద్యుత్ దీపాలంకరణ, సుందరీకరణ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగుల చవితి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొని స్వామివారి కృపకు ప్రాప్తులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి, ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, కార్యనిర్వాహణ అధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో నిర్భయంగా ఓటేద్దాం..

### కేంద్ర బలగాలతో డీఎస్పీ రాములు కవాతు



**వరంగల్ వాయిస్, రేగొండ :** మేమున్నాం, మీరు భయపడవద్దు, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోండని భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు. మండల కేంద్రంలో గురువారం పోలీస్ కవాత్ (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పెద్ద బస్టాండ్ మీదుగా, గ్రామాల్లోని పురవీధుల గుండా సైరన్ల మధ్య ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు స్థానిక పోలీస్ స్టేషన్ ముఖ్య కూడలి వద్ద ప్రజలను, రాజకీయ నాయకులను యువకులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రజలు తమ ఓటు నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాజకీయ నాయకులు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. డబ్బు సరఫరాపై పోలీసుల నజర్ ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తమకు సమాచారం అందజేయాలని వారు పిలుపునిచ్చారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. చిట్యాల సీఐ వేణు చందర్, రేగొండ ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి, టేకుమట్ల ఎస్ఐ సుధాకర్, ఘనపూర్ ఎస్ఐ సాంబమూర్తి, చిట్యాల ఎస్ఐ రమేష్, మొగుళ్లపల్లి ఎస్ఐ శ్రీధర్, పోలీస్‌సిబ్బంది, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## పరకాలలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల గంగాధర్ రావు, పోశాల సదానందం ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీటిలో మునిగే నావ అని, ఆ పార్టీని ఎవరూ కూడా విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. నాలుగు రోజుల్లో పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. పారీపై, నాపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని, సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట ,పోతరాజు పల్లె గ్రామానికి చెందిన 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో 200మందికిపైగా యువకులు, మహిళలు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే పరకాల పట్టణంలోని వీరా యూత్ అసోసియేషన్ సభ్యులు సుమారు 50మంది బీఆర్ఎస్ లో చేరడం జరిగింది. పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ విద్యార్థి సేన సుమారు 200మంది ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మీ బిడ్డను నేను.. ఆశీర్వదించండి

## బీజేపీ అభ్యర్థి కాళీ ప్రసాద్



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల బిడ్డగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండని పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పరకాల పట్టణ ప్రజలను కోరారు. గురువారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణ వ్యాపారస్తులను కలుస్తూ బీజేపీకి ఓటు వేయాలని, పరకాల బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని, నన్ను ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి పరకాల పట్టణ అభివృద్ధికి తాను కృషి చేస్తానని, పరకాల లోని వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెందేందుకు మీ అందరి కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్పీ జయంత్ లాల్, మార్త భిక్షపతి, గోగుల రాజిరెడ్డి, పుట్ట రవీందర్, దుబాసి వెంకటస్వామి, పిట్ట వీరస్వామి, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణా చారి, మార్త రాజభద్రయ్య, సిరంగి సతీష్ కుమార్, గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, నాగలి రంజిత్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మారేడు గొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, దుబాసి కృష్ణ ప్రసాద్, మారబోయిన శివకుమార్, ఎరుకల దివాకర్, బీరం రాజిరెడ్డి, పిట్ట కిషోర్, ఆకుల రాంబాబు, చెరుపెల్లి సునీల్, ఒంటేరు వీరేష్, సాంబమూర్తి, మామిళ్లపల్లి సారంగపాణి, దార్న నారాయణదాసు, బండారి కృష్ణ, చిలువేరు చిరంజీవి, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అభినవ్ భాస్కర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యువనేత, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ నలుమూలల నుంచి విచ్చేసిన 1500మంది యువ మిత్రులు బీఆర్ఎస్ అభ్యర్థి వినయ్ భాస్కర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వినయభాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యువకుల పాత్ర అనిర్వచనీయమైనదని, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు.




# హ్యాట్రిక్ పక్కా..

## పరకాలలో మరోమారు 'చల్లా' విజయం తథ్యం

**ఊపందుకుంటున్న ప్రచారం**

**ప్రజల్లోకి దూసుకుపోతున్న కారు**

**కాంగ్రెస్, బీజేపీ కుట్రలు ఫలించవు : చల్లా ధర్మారెడ్డి**



**రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ మరోమారు అధికారం చేజిక్కించుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో జైత్రయాత్ర కొనసాగించిన ఆ పార్టీ హ్యాట్రిక్ ను సొంతం చేసుకొని తెలంగాణలో చరిత్ర లిఖించాలన్న వ్యూహంతో ముందుకు సాగుతోంది. అదేవిధంగా పరకాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి తన విజయాన్ని ఖరారు చేసుకున్నారు. నియోజకవర్గంలోని ఊరు, వాడ చుట్టివస్తున్న చల్లా ధర్మారెడ్డి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడంద్వారా రాష్ట్రం ఎలా అభివృద్ధి సాధిస్తుందో ఓటర్లకు వివరిస్తున్నారు. దీంతో ప్రతిపక్షాలకు అందనంత స్పీడ్ తో కారు దూసుకుపోతోంది. జనమంతా ఆయనకే జేజేలు పలుకుతున్నారు.**

కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించేది బీఆర్ఎస్ పార్టీనేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమం గురించి ఆలోచించేది సీఎం కేసీఆర్ ఒక్కరేనన్నారు. అందుకే ప్రజలకు ఆయనపై అపారమైన ప్రేమ ఉన్నదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వారితో జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు అందాయని ధర్మారెడ్డి గుర్తు చేశారు. కరెంటు, తాగు, సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం మెరుగైందన్నారు. సంపద, తలసరి ఆదాయం పెరిగిందని, భూముల విలువ రెట్టింపైందని వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమం ఒకవైపు, అభివృద్ధి ఇంకోవైపు జరిగిన మాట వాస్తవం కాదా అంటూ 'చల్లా' ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ పౌరుషానికి.. ఢిల్లీ, గుజరాత్ అహంకారానికి మధ్య జరుగుతున్న పోటీ అని ఆయన అన్నారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం మీద జరుగుతున్న దాడిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధిని ఆగం చేయాలని చూస్తున్న వారి కుట్రలను భగ్నం చేయాలని ధర్మారెడ్డి కోరారు.

### రాష్ట్రానికే తలమానికం..

రాష్ట్రానికే తలమానికంగా పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు తనను కడుపులో పెట్టుకొని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ఇప్పటివరకు కొన్ని పనులు పూర్తి చేసుకున్నామని వెల్లడించారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. పదవులు వస్తాయి.. పోతాయి కానీ, పదవి ఉన్నప్పుడు ఏమి చేశామన్నదే ముఖ్యమన్నారు. విపక్ష పార్టీల నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నప్పుడు వారు ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారని ధర్మారెడ్డి ప్రశ్నించారు. సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో 1100 ఎకరాల్లో మెగా టెక్స్టైల్ పార్కు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన విషయాన్ని ధర్మారెడ్డి గుర్తు చేశారు. ఇక్కడ సుమారు పదివేల మందికి ప్రత్యక్షంగా, మరో పదిహేను వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించనున్నట్లు వివరించారు. ప్రజలు దీన్ని గమనించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

### ప్రజలు ఆలోచించాలి..

ప్రస్తుతం తెలంగాణలో ఎన్నికల సంగ్రామం సాగుతోంది. ఈ తరుణంలో ఓటరు మహాశయులకు ఓ చిన్న విషయం వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చల్లా ధర్మారెడ్డి ప్రకటించారు. 'ఓ రైతు వరి సాగు చేయాలంటే ఎంతో కష్టపడాలి. నారు పోసినప్పటి నుంచి.. కోతకు వచ్చే వరకు ఎంతో కష్టం ఉంటుంది. ఆ కష్టం రైతు కుటుంబాల్లో పుట్టిన మనందరికీ తెలుసు. కానీ.. తీరా వరి కోసి కళ్లల్లో ధాన్యం కుప్పపోసే సమయానికి.. బిచ్చగాళ్లలాగా వడ్లు అడుక్కోవడానికి కొందరు వస్తారు. ఎంతో కొంత ధాన్యం పోస్తే తీసుకొని వెళ్తారు. మళ్లీ కనిపించరు. ఇప్పుడు పరకాల నియోజకవర్గంలో కూడా అలాంటి పరిస్థితే ఉంది. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి.. కాబట్టి ఓట్లు అడుక్కోవడానికి చాలామంది వస్తున్నారు. మరి ఇన్నాళ్లు వారు ఎక్కుడున్నారనేది ప్రజలే ఆలోచించాలి. మన చల్లా ధర్మారెడ్డి నిత్యం మనతోనే ఉన్నారు. రైతు పొలాన్ని కంటికి రెప్పలాగా కాపాడుకున్నట్టు నిత్యం పరకాల నియోజకవర్గ ప్రజల గురించే ఆలోచించారు. 2009లో ఆయనను ఓడించినా.. ప్రజల నిర్ణయానికి గౌరవం ఇచ్చి.. పరకాల అభివృద్ధి కోసం కొట్లాడి కోట్లాది రూపాయలు తీసుకొచ్చారు. అది గుర్తించిన ప్రజలు 2014, 2018 ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారు. ఆ రోజు నుంచి పదేళ్లు మన ధర్మన్న చేసిన అభివృద్ధిని, మంచి పనులను మనం కళ్లారా చూశాం. ఆ ఫలితాలను అనుభవిస్తున్నాం. కేవలం ఎన్నికల సమయంలో ప్రజల మధ్యకు వచ్చే నాయకులను ప్రజలు గమనించాలి. వారు ఎన్నికల తర్వాత మళ్లీ కంటికి కనిపించరు. కానీ.. మన ధర్మన్న నిత్యం మనతోనే.. మనలోనే ఒకడిగా ఉంటారు. అనే విషయాన్ని గుర్తించాలి'. మీరు వేసే ఓటు ఎంతో విలువైనది. దాన్ని అభివృద్ధి ప్రదాత కోసం వేస్తే.. ఆ ఓటుకు ఎంతో విలువ ఉంటుంది. మీకు గౌరవం ఉంటుందంటున్నారు

### ఒక్క చాన్స్ అంటూ ప్రజల్లోకి..

కాంగ్రెస్ నేతలు ఒక్క చాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారని, కానీ పదకొండు సార్లు చాన్స్ ఇచ్చినా తాగడానికి నీళ్లు ఇవ్వడం చేతకాని పార్టీ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. ఆరు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేయని పనిని, సీఎం కేసీఆర్ పదేళ్లలోపే రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి చూపారన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులు.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ తోపాటు ప్రజల దీవెనలతో పరకాలకు సేవ చేసే అదృష్టం దక్కిందని, చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటానన్నారు. పరకాల ప్రజల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న సేవకుడనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో అన్ని వర్గాలకు అండగా నిలిచిందన్నారు. అన్ని కులాలకు, మతాలకు సముచిత స్థానం ఇస్తూ పండుగలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను ప్రజలు తిప్పి కొట్టేలా బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలను చైతన్య పరచాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు విడమర్చి చెప్పాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోని ప్రతిపక్షాలకు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య జీవనం కొనసాగిస్తూ, పరకాల నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపిన తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని చల్లాధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

### గెలుపు తథ్యం.. మెజార్టీనే లక్ష్యం

2023 నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు తథ్యమని, మెజార్టీ పైనే దృష్టి సారించినట్లు పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు. అభివృద్ధి పరంగా పరకాల నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపిన ధర్మారెడ్డిని ఎమ్మెల్యేగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. గెలుపు ఖాయమైనప్పటికీ భారీ మెజార్టీ కోసం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. పరకాల ప్రజల కలలను సాకారం చేసిన ఆయనను మరోసారి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

### నేడు సీఎం రాక..

పరకాలలో బీఆర్ ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి విజయమే లక్ష్యంగా శుక్రవారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించనున్నారు. ఈ మేరకు సభ ఏర్పట్లను ధర్మారెడ్డి దగ్గరుండి పరిశీలించారు. భారీగా తరలి రానున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలంటూ సూచించారు.



# మా ఓటు శ్రీహరికే

## షాపెల్లి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం




**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** మా ఓటు కడియం శ్రీహరికే అంటూ జఫర్ గడ్ మండలం షాపెల్లి గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గురువారం షాపెల్లి చేరుకోగా గ్రామ ప్రజలు అపూర్వ రీతిలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ..ఏకగ్రీవ తీర్మానం చేసిన షాపెల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానంటూ హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. అర్హులైన అందరికీ దళిత బంధు, గృహలక్ష్మి ఇళ్లను మంజూరు చేస్తానన్నారు. గ్రామంలో కమ్యూనిటీ భవనం, సీసీ రోడ్లను మంజూరు చేస్తానన్నారు. ఒక్క సారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలులో లేవని ప్రశ్నించారు. ఆ పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ సందర్భంగా షాపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న, గ్రామ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు బీఆర్ స్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ, గ్రామశాఖ అధ్యక్షులు కుమార్, జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్, ఎంపీటీసీ శివయ్య, ఎంపీపీ సుదర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో ఎర్రబెల్లి

## ఘన స్వాగతం పలికిన ప్రజలు

## కేసీఆర్‌ను మరోసారి ఆదరించాలంటూ విజ్ఞప్తి





**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలంలోని రామచంద్రపురం, పెద్దతండ, రాజీవ్ నగర్, నల్లకుంట తండా, చిన్నమదూరు, కోలుకొండ, చౌడూరుతోపాటు పలు గ్రామాల్లో పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అయనకు అడుగడుగునా బతుకమ్మలు, డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బోనాలతో స్వాగతం పలికారు. యువత బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ మీ తండాలో మీ రాజ్యాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడు సీఎం కేసీఆర్ కు అండగా నిలువాలని కోరారు. గ్రామపంచాయతీలకు దీటుగా గూడాలను, తండాలను అభివృద్ధి చేసి తండాల రూపు రేఖలు మార్చి, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందజేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని తొమ్మిదేళ్లలో బీఆర్ ఎస్ చేసిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని సూచించారు. కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తానంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మూడు గంటల కరెంటు చాలంటుందని ఆరోపించారు. మీకు ఏ ప్రభుత్వం కావాలో మీరే నిర్ణయించుకోవాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము పురుగు నివారణపై అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆయిల్ ఫామ్ లో కొమ్ము పురుగు నివారణపై విదేశీ సైంటిస్టులు రైతులకు అవగాహన కల్పించారు. గురువారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మాందారుపేట శివారులోని కాని గంటి సదానందం వ్యవసాయ క్షేత్రంలో ఉన్నటువంటి ఆయిల్ ఫామ్ తోటను నీకోలాస్ (మలేషియా), డాక్టర్ లారెన్స్ (ఫ్రాన్స్), విజయన్ (ఇండోనేషియా) సైంటిస్టులు పరిశీలించారు. అనంతరం ఆయిల్ ఫామ్ రైతులకు కొమ్ము పురుగు నివారణపై అవగాహన కల్పించారు. కొమ్ము పురుగు నివారణలో భాగంగా మెట రైజం అనే మందులను వాడాలని సూచించారు. ఒక ఎకరానికి ఐదు కిలోల చొప్పున బయో కంజబ్జన్ కంపెనీ నుంచి తెప్పించి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అడ్వైజర్ రంగనాయకులు, జనరల్ మేనేజర్ సతీష్ నారాయన్, నర్సరీ అసిస్టెంట్ మేనేజర్ చాణక్య, రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, రైతులు కేతిపల్లి ఆదిరెడ్డి, పోతు రవీందర్ రెడ్డి, పున్నం మల్లారెడ్డి, దుంపల మహేందర్ రెడ్డి, మొట్ల కిషన్, మాడ బుచ్చిరెడ్డి, పోతు వాసుదేవరెడ్డి, కాని గంటి రేణుక తదితరులు పాల్గొన్నారు.



# సభాస్థలిని సందర్శించిన సీపీ

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల బీఆర్ ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి విజయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభాస్థలిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సభాస్థలితోపాటు హెలిపాడ్ ను ఆయన తనిఖీ చేశారు. సభా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధులపై ఆరా తీశారు. అనంతరం పరకాల పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# జనం మనుషుల గోస



"ఒకే ఒక్క సిరా చుక్క పలు మెదళ్ల కదలిక".. ఆ సిరా చుక్కను ఒక సమాచారాన్ని అందించే ఆయుధంగా చేసుకొని పాత్రికేయ వృత్తిని ఎంచుకున్న జర్నలిస్టు మిత్రులు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యాజమాన్యాలు, ఎన్నికల్లో పాల్గొంటున్న నాయకుల నుంచి ఎదుర్కుంటున్న ప్రతికూల పరిస్థితులను పరిశీలించినప్పుడు "జనం మనుషులుగా" ఓ జర్నలిస్టు మిత్రుడు పేర్కొన్న పాత్రికేయుల గోస ఇక్కడ చెప్పాలనిపించింది.

ఎప్పటిలాగే ఎన్నికలొచ్చాయి. ఈ సారి ఎన్నికలు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల అనంతరం వచ్చిన ఎన్నికలు. ఈ ఎన్నికలు వచ్చే నాటికే అనేక పత్రికలు పీడీఎఫ్ పత్రికలుగానో, ట్యాబ్లాయిడ్ లేని పత్రికలుగానో రూపాంతరం చెందాయి.

కార్పోరేట్ వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ రంగం లోని సమాచార పౌర సంబంధాల శాఖ మినహా మధ్య తరగతి వాణిజ్య వర్గాలు ప్రకటనలు విడుదల చేయలేని స్థితిలో పత్రికలు అనేకం కుదేలయిపోయిన సందర్భం ఇది.

ఈ దశ లో అయిదేళ్లకే వచ్చే ఎన్నికలైనా తెలంగాణా శాసన సభకు వచ్చిన ఎన్నికలను, ఇతర ఎన్నికలలో భాగస్వామ్యమయ్యే రంగాలు ఎలాగైతే వాణిజ్య వస్తువుగా స్వీకరించ దల్చుకున్నాయో పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కూడా అలాగే పరిగణించాయి. ఆ దిశగా వాళ్ళెంచుకున్న వాణిజ్య వ్యూహాలకు వత్తిళ్లను అనుభవించేది డైరెక్టుగా నయితే స్థానిక పాత్రికేయులు.. ఇన్ డైరెక్టుగా అయితే అడ్వర్టైజ్ మెంట్ విభాగం.

ఎన్నికలొచ్చినయి. పార్టీలు తమ అభ్యర్థులను నిర్ణయించినై. ఆ నిర్ణయ ప్రకటన రావడమే తరువాయి స్థానిక విలేకరుల పై యాజమాన్యాల వత్తిడి షురువయింది. పార్టీల నాయకులు తమ తమ ప్రచారం ఆరంభించడానికి బీ ఫాం ల కోసం ఎదురుచూస్తున్న దశలోనే ఆయా నాయకుల దగ్గర పెయిడ్ వార్తల ప్యాకేజీలు తీసుకు రమ్మని మిడిల్ మేనేజ్ మెంటుల వత్తిడి.

దీంతో గవ్వ రాకడ, గడియ రికాం లేని గ్రామీణ పాత్రికేయులు ఎగిలివారంగనే ఇల్లు వదిలి నాయకుల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు మొదలు పెట్టారు. మొదట్లో వీళ్ల రాకను కాసింత గౌరవ పూర్వక అంశంగా పరిగణించిన నాయకులు, రోజులు గడుస్తున్న కొద్దీ గంజిలో ఈగ తరహాలో జర్నలిస్టులను చూడడం మొదలయింది.

నిజానికి అరవై రోజులకు పైగా ఉన్న సమయం లో ఈ షెడ్యూల్ కు సరిపడా ఖర్చు చేసే సామర్థ్యం లేని నాయకులు దీన్ని బర్డెన్ గా భావించి కూడా ఉండొచ్చు. అందువల్ల కూడా పాత్రికేయ వృత్తిని ఒక ప్యాషన్ గా ఎంచుకున్న ఒక తరం ప్రతినిధులకు ఆశించిన గౌరవం లభించని దుస్థితి నెలకొన్నది. యజమాన్యాలకు కరోనా కాలం నుంచి ఇప్పటి వరకు వాళ్ళు పడ్డ కష్టాలకు ఫలితం ఈ ఎన్నికల్లోనే లభించాలనే తాపత్రయం. వాళ్లకి బిజినెస్ ఇవ్వగలిగితే తమకు తృణమో ఫణమో లభించడం తో బాటు గుర్తింపు వస్తదనే ఆశతో గ్రామీణ పాత్రికేయులు. దీపావళి సందర్భంగా బాంబులను విక్రయించిన తరహా సంతోష గురుతులు. ఈ స్థితిలో జర్నలిజం ఉపాధి నందించే వృత్తి గా ఎంచుకున్న ఒక వర్గం గత నెల రోజులుగా పడుతున్న కష్టాలు వర్ణనాతీతం.

నాయకులు వాళ్ల కంపల్షన్స్ దృష్ట్యా కనీసం పట్టించుకోరు. యాజమాన్యాలు వత్తిడి పెట్టక మానని సంక్లిష్ట దశ. పత్రికల్లో ఈ కారణం గా వార్త ప్రచురితం కాకుంటే ఆ మరుసటి రోజు నుంచి సదరు జర్నలిస్టులను చూసీ చూడనట్టు చేస్తున్న నాయకుల అనుచర గణాలు. ఇప్పుడున్న దశ చాలా ఇబ్బందికర దశ.

ఓట్ల పండుగ వార్తల పండుగగా ఎన్నికల తెర లాంటి ఆంధ్ర ప్రభ తరహా దిన పత్రిక వెలువరించిన విశ్లేషణాత్మక వార్తలు రాసిన ఎన్నికల విశ్లేషణలకు ఇప్పుడు కాలం చెల్లింది. యూ ట్యూబర్లు నాయకుల వార్తలను వాళ్లకిష్టమైన రీతిలో ఇస్తారు.

పీడీఎఫ్ పత్రికల్లో పెయిడ్ ఆర్టికల్స్ వస్తాయి. వాటిని కొన్ని చోట్ల నాయకులే నిర్వహిస్తారు. ఇప్పుడు పత్రికలు సమాచార వాహకాలు అనాలో లేదో తెలియని ఇబ్బందికర పరిస్థితి. పాత్రికేయుడు అని మనల్ని మనం చెప్పుకోవాలో లేదో తెలియని దీన గాథ పాత్రికేయులది.

నేను మొదట్లో ఆంధ్ర ప్రభ లో స్ట్రింగర్ గా చేరినప్పుడు మా బాపు దోస్తు మల్కాపురం పెద్ద రాజేశ్వర్ రెడ్డి మా ఇంటికి వచ్చిన సందర్భం లో మా బాపు ముందు "మీ వోడు ఏం జేస్తున్నడు దామన్న" అని అడిగిన ప్రశ్న.. దానికి బాపు జర్నలిస్ట్ అని జవాబు చెప్పగానే ఆయన నన్ను ఎగాదిగా చూసిన సందర్భం.. ఇవన్నీ కలగలిసి ఇప్పుడు ప్యాకేజీ ల ఉచ్చులో విలవిలలాడుతున్న పాత్రికేయుడి జీవన పోరాటం కళ్ల ముందు మెదిలి నిట్టూర్పు రూపం లో బయటకు వస్తున్నది.



- పీవీ కొండల్ రావు
సీనియర్ జర్నలిస్ట్

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com